17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,7 ఏప్రిల్ 2024

భక్తిశ్రద్ధలకు ప్రతీక రంజాన్ మాసం

ఇఫ్తార్ విందులో డిప్యూటీ సీఎం 'కొట్టు'

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: దైవం పట్ల భక్తిశ్రద్ధలకు ప్రతీక పవిత్ర రంజాన్ మాసమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక మస్జిద్ మహమ్మదీయ ఖురేషి చిన్న మసీదులో శనివారం సాయంత్రం ఆయన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో నిష్టతో భక్తిశ్రద్ధలతో ఉపవాసం పాటిస్తారు అన్నారు. ముస్లిం కుటుంబాలన్నీ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆర్థికంగా బలపడాలని, అందరికీ మేలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. అందరం సోదర భావంతో కలిసి మెలిసి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ ప్రెసిడెంట్ షఫీ ఉర్ రహమాన్, సెక్రటరీ జహీర్ రెహమాన్, వైస్ ప్రెసిడెంట్ ఖలీల్ రెహమాన్, తాజుద్దీన్ బాబా, షేక్ అహ్మద్ తదితర ముస్లిం పెద్దలు, యువకులు పాల్గొన్నారు. ఇమామ్ హల్తాఫుర్ రెహమాన్ రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్రి భాస్కరరావు, ప్రముఖ న్యాయవాది శిరిగినీడి విజయ్ కృష్ణ,దృశ్యకళలకార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వంరావు, పలువురు వార్డు ఇన్చార్జిలు పాల్గొన్నారు.

శక్తివంతమైన దేశంగా భారత్‌ను తీర్చిదిద్దిన ప్రధాని మోడీ

బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోలవరం నుండి కైకలూరు వరకు కార్ల ర్యాలీ

ర్యాలి ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి

పోలవరం,మేజర్న్యూస్ :ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా భారత్ ను తీర్చిదిద్దిన ఘనత నరేంద్ర మోడీకి దక్కుతోంది అని, అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా గత పది సంవత్సరాల బిజెపి పాలన సాగింది అని బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజ నేయ చౌదరి అన్నారు. 44వ బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో పోలవరం నుండి కైకలూరు వరకు భారీ కార్ల ర్యాలీ నిర్వహిం చారు. శనివారం ఉదయం పట్టిసీమ లోని శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్ తోపాటు జిల్లా వ్యాప్తంగా తరలివచ్చిన బిజెపి నాయకులు, కార్యకర్తలు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పోలవరంలో బిజెపి స్తూపం వద్ద పార్టీ జెండాను జిల్లా అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ఆవిష్కరించగా బిజెపి నాయకులు, కార్యకర్తలతో భారీ కార్ల ర్యాలీనీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయచౌదరిజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అతిపెద్ద పార్టీఅని, గత పది సంవత్సరాల్లో ప్రపంచ దేశాలకు పోటీగా భారత్‌ను అన్ని రంగాల్లో మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. పోలవరం నుండి ప్రారంభమైన కార్ల ర్యాలీ కన్నాపురం, కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెంతోపాటు ఏలూరు మీదుగా కైకలూరు వరకు ర్యాలీ సాగింది. మార్గమధ్యలో మద్ది ఆంజనేయ స్వామి వారిని బిజెపి నేతలు దర్శించుకున్నారు.పోలవరం,చింతలపూడి, దెందులూరు, ఏలూరు, కైకలూరు నియోజకవర్గల పరిధిలో ఈ ర్యాలీ నిర్వహించగా ఐదు ప్రాంతాల్లో బిజెపి జెండా స్థూపాన్ని ఆవిష్కరిస్తామన్నారు. ర్యాలీ లో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిర్మల కిషోర్, పార్లమెంట్ కన్వీనర్ కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతి రాణి, దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి చైతన్య, చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ ఏసుబాబు, ఏలూరు కన్వీనర్ గాది రాంబాబు, పోలవరం నియోజకవర్గ కన్వీనర్ రామకృష్ణ, జిల్లాప్రధానకార్యదర్శిలునడపనధనభాస్కర్, నగడపాటి సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు కర్రిబండి నాగరాజు, పలువురు మండలాధ్యక్షులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉండి సీటు నాకు అని చెప్పలేదు రామరాజుకు లేదనలేదు

విజయనగరం నుండి కూడా ఆహ్వానం .. పార్టీ నిర్ణయం శిరోధార్యం



భీమవరం,మేజర్న్యూస్: అధిష్టానం చెబుతుంది. నేను పోటీలో లేకపోతే ప్రజలు ఆమోదిస్తారని అనుకోవడం లేదు అని నరసాపురం ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజుఅన్నారు. శనివారం సాయంకాలం భీమవరం శివారులో ఉన్న తన స్వగృహంలో మీడియాతో మాట్లాడారు . నేను నిన్ను తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయ్యాను కాబట్టి ఆ పార్టీ నిర్ణయం ప్రకారం నేను ఫాలో అవుతా ఎక్కడి నుంచి పోటీ చేస్తాను అనేది పార్టీ నిర్ణయం తీసుకుంటుందన్నారు .ఉండి సీటు నాకూ అని చెప్ప లేదు..రామరాజుకు సీటు లేదనిచెప్పలేదు.నాఆశయం కూటమి అభ్యర్థిగా పోటీ చేయడం.కూటమి తరపున ప్రజాక్షేత్రంలో ఉంటాననిరఘురామ కృష్ణంరాజు మరోసారి స్పష్టం చేశారు.ఎక్కడ నుండి అనేది నాకు తెలియదు..నేను ఖచ్చితంగా పోటీలో ఉంటానన్నారు. పార్టీ ఆదేశాల మేరకు ఎంఎల్ఏనా?ఎంపీ నా?అనేది పార్టీ ఇష్టం అని వివరించారు.విజయనగరం నుండి ఆహ్వానం వచ్చింది..ఎక్కడ నుండి అయినా పోటీకి రెడీగా ఉన్నానని స్పష్టం చేశారు.

చిన్నాన్నని చంపారని చెల్లెళ్లు చెబుతున్నారు

ఇద్దరు అక్కాచెల్లెళ్లు తన చిన్నాన్ని దారుణంగా చంపిన విషయం ప్రజలందరికీ చెబుతున్నారు.చూస్తూచూస్తూ హంతకులను ప్రోత్సహిం చడం న్యాయమా అని ఇద్దరు ప్రశ్నిస్తున్నారని ఆయన అన్నారు. నీ తల్లి నీ వెంట లేదు.. ఏదో భయం కోసం ఒక ముద్దు, ఒక ఆశీర్వాదం.. ఇచ్చినప్పటికీ కూడా ఆమె మద్దతు లేదని ఎంపీ తెలిపారు.విజయమ్మ కుమార్తెను కూడా ఆశీర్వదించి పంపారంటే తూచ్.. అని.. అర్థం అన్నారు. రాష్ట్రంలో ఎన్నో హత్యలు చేసి నేను సేవ చేస్తాను అంటే. ఇంకా ఎవరైనా నమ్ముతారా?అని రఘురామకృష్ణంరాజు ప్రశ్నించారు.

కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలి

-ఏలూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మహేష్ యాదవ్

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు పార్లమెంట్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్లమెంట్ టిడిపి అభ్యర్థిపుట్టామహేష్‌యాదవ్ తెలుగు దేశం పార్టీఅనుబంధ కమిటీల ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సమస్యలు తెలుసుకొని సంక్షేమం గురించి చర్చించి వారి సలహాలను తీసుకొని రాబోయే రోజులలో అందరం కలిసి కట్టుగా ఎలా ముందుకు వెళ్ళాలి అనే అంశాలపై చర్చించారు. ఏవిధంగాఏలూరుజిల్లాలోఎమ్మెల్యే అభ్యర్థులను పార్లమెంట్ సీటుని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి ఒక ప్రణాళిక సిద్ధం చేసి అందరం కలసి కట్టుగా పని చేద్దాం అని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా,రైతు, బీసీ,మైనార్టీ, యువత, విద్యార్థిని విభాగల పార్లమెంట్ అధ్యక్ష , ప్రధానకార్యదర్శులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన కమ్మ శివరామకృష్ణ

ఏలూరు,మేజర్న్యూస్ : దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో కమ్మ శివరామకృష్ణ తెలుగుదేశం పార్టీలో శనివారం నల్లజర్లలో చేరారు. నాతో పాటు పచ్చి తెలుగుదేశం పార్టీలో చేరిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శివరామకృష్ణ అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు అభ్యర్థి బడేటి చంటి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల ర్యాండమైజేషన్ కోసం పటిష్టమైన ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ ఆదేశం

భీమవరం,మేజర్న్యూస్ : స్థానికకలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం 7నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతోఈవీఎంల రేషనల్లైజేషన్ ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట బందోబస్తు నిత్యంకొనసాగాలనిఅధికారులను ఆదేశించారు.ఈనెల12వ తేదీ నుంచిఈవీఎంలమొదటి ర్యాండమైజేషన్ జరుగుతుందని ,అనంతరం వివిధఅసెంబ్లీనియోజవర్గాలకు ఈవీయంలు కేటాయించ బడతాయన్నారు.ఈవిషయమైరాజకీయపార్టీలప్రతినిధులకు ముందు గానే సమాచారాన్ని అందజేసి రాండమైజేషన్ ప్రక్రియకు హాజరయ్యేలా తెలపాలన్నారు. ఈ ఈవీయంలను పూర్తిస్థాయి పోలీస్ బందోబస్తుతో సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించి వివిధ పార్టీల ప్రజా ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్స్‌లో భద్రపరిచి సీల్ చేయడం జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు,అగ్నిమాపకనిరోధక పరికరాలు, నిరంతర పోలీస్ పర్యవేక్షణలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేసం లో జిల్లా జాయింటు కలెక్టరు సి.వి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు,ఆర్డీవోలుకె.శ్రీనివాసులు రాజు,యం. అచ్యుత అంబరీష్,కె.చెన్నయ్య, ఆచంట నియోజక వర్గ ఆర్వో వి.స్వామి నాయుడు,పాలకొల్లు నియోజకవర్గ ఆర్వో బి.శివ నారాయణ రెడ్డి, సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

నగదు జప్తు కేసులు 24 గంటలలోపే పరిష్కరించాలి

-స్వేచ్ఛగా,న్యాయంగా ఎన్నికలు నిర్వహించే బాధ్యత డిఇఓలు,ఎస్పీలదే

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

ఏలూరు,మేజర్న్యూస్ : రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలనుశాంతియుతంగా,స్వేచ్ఛగా,న్యాయబద్ధంగా నిర్వహించ వలసిన బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు,ఎస్పీలపైనే వుందని రాష్ట్ర ప్రధానఎన్నికలఅధికారి ముఖేష్‌కుమార్‌మీనా పేర్కొన్నారు. అమరావతి అందరూసమన్వయం,ఓర్పుతోవ్యవహరిస్తూ సమస్యలపై సమగ్ర అవగాహనలతో తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని ఆదేశించారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండిఅన్నిజిల్లాలఎన్నికల అధికారులు, పోలీస్‌సూపరింటెండెంట్లు,పోలీస్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేశారు. ఇందులో భాగంగాఏలూరుఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,పివో ఐటిడిఏ ఎం సూర్యతేజ, డిఆర్వో డి. పుష్పమణి,జిల్లాలోని రిటర్నింగ్‌అధికారులు,నోడల్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరయ్యారు. ఎన్నికలకమీషన్ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎన్నికల్లోఎటువంటిహింసకు,రీపోలింగ్‌కు తావులేకుండా పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని ఇంటర్నల్ సరిహద్దులు, జిల్లా సరిహద్దుల్లో పటిష్టంగా చెక్ పోస్టుల వద్ద నీఘాపెట్టి గంజాయి, లిక్కర్, నగదు, ఉచిత అక్రమ రవాణా వస్తువులపై తనిఖీలు పటిష్టంగా చేపట్టాలని ఎన్నికల అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లాలోనిరిటర్నింగ్‌అధికారులైనఎన్ఎస్ కె.ఖాజావలి, ఎం.ముక్కంటి, కె.అద్దయ్య,వై.భవానీశంకరి,కె.భాస్కర్,కలెక్టరేట్ఏవో కాశీవిశ్వేశ్వర రావు, నోడల్ అధికారులు, జెడ్పి సిఇఓ కె. ఎస్.ఎస్.సుబ్బారావు, డిపివో తూతిక శ్రీనివాస విశ్వనాథ్, డిఇఓ అబ్రహాం, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ భానుశ్రీ,ఎన్నికల నిర్వాహక అధికారులు, పాల్గొన్నారు

జగనన్న ప్రభుత్వం మళ్లీ రావడానికి సహకరించాలి : ఆళ్లనాని

ఏలూరు,మేజర్న్యూస్ : అవినీతికి మారుపేరైన చంద్రబాబు జన్మ భూమి కమిటీలు వొద్దని,నేరుగా లబ్దిదారునికి సంక్షేమ ఫలాలు అందించి, ప్రతి కుటుంబాన్ని అభివృద్ధి చేసే జగనన్న ప్రభత్వానికి మద్దత్తు నిచ్చి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను మాజీ ఉపముఖ్య మంత్రి,ఎమ్.ఎల్.ఏ. ఆళ్ల నాని కోరారు. శనివారం 3వ రోజు ఇంటింటా ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక 22వ డివిజన్లో డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు ఆధ్వర్యంలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్.ఎల్.ఏ. ఆళ్ల నానికి కార్యకర్తలు స్వాగతం పాలికారు. ఈ సందర్భంగా ఆళ్ల నాని కార్యకర్తలునుద్దేశించి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వలన దళారులు లేకుండ నేరుగా సంక్షేమ కార్యక్రమాలు ఇంటి ఇంటికి చేరుతున్నాయని అన్నారు. మరొకసారి భారీ మెజారిటీతో తననుగెలిపించాలనిప్రజలనుకోరారు. ఎమ్.ఆర్.ఎ .కాలనీ,సత్రంపాడు గడప గడపకు ప్రచారం అధిక సంఖ్యలో కార్యల నడుమనాని ప్రచారంసాగించారు.ఈప్రచార కార్యక్రమంలో ఎమ్.పి అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్,ఈడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,కో అప్షన్ మెంబర్లు ఎస్.ఎమ్.ఆర్.పెదబాబు, జాన్ గురనాద్,ఏ.ఎమ్.సి.చైర్మన్ నెరుసు చిరంజీవి,డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, మంచెం మైబాబు,కార్పొరేటర్లు కిలారీ దుర్గారావు,కలవకొలను సాంబ,పొలిమేర రాందాస్,కోయాసత్తి బాబు,తంగేళ్ల రాము,జయాకర్,స్థానిక నాయకులు మందపాటి కిషోర్,టి.ఎస్.ప్రసాద్,పి.కుటుంబరావు,కు.జాన్ యేసు,తూతిక రంగారావు పాల్గొన్నారు.

తెల్లం రాజలక్ష్మి ఎన్నికల పర్యటన

- సంక్షేమాభివృద్ధి పాలనకు మద్దతుఇవ్వండి
- పోలవరం నియోజకవర్గంలో వైయస్సార్సీపీని మరోసారి గెలిపించాలి

కుక్కునూరు,మేజర్న్యూస్ :కుక్కునూరు మండలం, గోమ్ముగూడెం మరియు దాచారం పంచాయితీల పరిధిలో అర్వాపల్లి, గుండుగూడెం,గుండంబోరు,లచ్చిపేట, నేమిలి పేట,దాచారం,బెస్తగూడెం,ఉప్పరామద్దిగాట్ల, సీతారమ పురం, గోమ్ముగూడెం గ్రామాలలో స్థానిక ప్రజా,ప్రతినిధులు పార్టీ శ్రేణులులతో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఎమ్యెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యాలక్ష్మి బాలరాజు ముందుగా పార్టీ శ్రేణులు బాలరాజురాజ్యాలక్ష్మికి డప్పు వాయిద్యాలతో, డీజే సౌండ్స్‌తో,పూలవర్షం కురిపించి జైజగన్, జై బాలరాజు అన్న,జై రాజ్యాలక్ష్మి అక్క అనే నినాదాలతో ఘనస్వాగతం పలికారు.అనంతరం వారు బారి బైక్ ర్యాలీ, భారీ జనసంద్రోహం మధ్యప్రచారరాధంతో రోడ్డుషో నిర్వహించి ప్రతిఇంటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, ఐదేళ్ల జగనన్న పాలనలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేసిన మేలును ప్రతి గడపకు వివరించి మరొక్కసారి రాజ్యాలక్ష్మి ని అశ్వీర్వాదించలీ అనికోరారు.అనతరంస్థానిక ప్రజా,ప్రతి నిధులతో నాయకులూ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు వెళ్ళాలి ప్రతి పక్షాలు చేస్తున్న అబద్ధపు నీచ కుట్రలను ఎలా తిప్పికొట్టలో చూసించారు.ఈ సందర్భంగా ఎమ్యెల్యే దంపతులు మాట్లాడుతూ గడప,గడపకు సంక్షేమ పాలన అందాలి అంటే మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మనందరి ప్రభుత్వం అధికారం చేప్పట్టిన తరవాత బీద, బడుగు, బలహీన, అణగారిన వర్గాల ప్రజాలకు అందించిన సంక్షేమాన్ని ప్రతి గడపకు విరివిగా తీసుకెళ్లాలి అని చూసించారు.వైసీపీప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరవాత కులం,మతం,పార్టీలు, రాజకీయాలు చెయ్యకుండా 130 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పాలను అందించారు అని,వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 2బటన్లు ఫ్యాను గుర్తుపై నొక్కి ఎమ్యెల్యేగా రాజ్యాలక్ష్మిని ఎంపీగా కారుమురు సునీల్ కుమార్‌ని గెలిపించాలిఅని అన్నారు .ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని, అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నను రాబోయే ఎన్నికలలో మళ్ళీ గెలిపించగలిగితే ఇప్పుడు ఇచ్చే సంక్షేమ పథకాలకంటే మెరుగైన ఫలాలను అక్క చెల్లమ్మల ఖాతాలో జమచేస్తారు అని అన్నారు.జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసిగ్రామాల్లోప్రజలునీరాజనం పలుకుతున్నా రని, రానున్న ఎన్నికలలో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తాను అని తెలియచేసారు.అనంతరం ప్రతిపక్షాలు నామీద గెలవలేక నేను ఆదివాసీ అడబిడ్డను కాదు అని కుట్రలు చేస్తున్నారు అని, ఎన్ని కుట్రలు చేసిన కుతంత్రాలు చేసిన నేను భయపడేది లేదు అని,రాబోయేరోజుల్లోనామీద దుష్ప్రచారం చేసిన వాళ్ళని చట్టాపరంగా, న్యాయపరంగా, చర్యలు తీసుకుంటాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చేబ్రోలు గీతవాణి, కుక్కునూరు సర్పంచ్ రావు మీనా, వైస్ ఎంపీపీ తాండ్ర రాజేష్, మండల పార్టీ అధ్యక్షులు కుచర్లపాటి నర్సింహారాజు, స్థానిక ఎంపీటీసీ సోడే సాధు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మండల నాయకులూ, కార్యకర్తలు, వివిధ అనుభంద సంఘాల అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వినర్స్, జేసియస్ కన్వినర్స్, గ్రామా సచివాలయం కన్వినర్స్ ,గృహాసరధులు తదితరులు అధికాసంఖ్యలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,రెవిన్యూ శాఖ
కలెక్టర్ వారి కార్యాలయం,ఏలూరు జిల్లా, ఏలూరు

స్వల్పకాలిక టెండర్ ప్రకటన

జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్,ఏలూరు జిల్లా, ఏలూరు వారు సమాచారము మరియు పౌరసంబంధాలశాఖ కార్యాలయములో వినియోగమునకు అవసరమగు NIKON 2611(24/120) KIT(1)GODOX VI(N)FLASH-(1), LEXAR 64GB CARD-(1), BAG-(1), TRANSCEND CARD READER-(1)DELL BRAND DESKTOP Intel core 13 12th Gen/8GB RAM/512GB SSD/WINDOWS11/MSOFF 20 DISPLAY/WIRED KEYBOARD / MOUSE/ BLUE TOOTH / WIFI with 3 year warranty-(1)లను సరఫరా చేయుటకు ఆసక్తి గల వారు 6వ తేదిఉదయం గం.11ల నుండి 8వ తేది మధ్యాహ్నం గం.1.00 లోపు స్వల్ప కాలిక టెండర్ను కలెక్టర్ వారి కార్యాలయంలోని హెచ్-విభాగములోని టెండర్ బాక్స్‌లో వేయవలసినదిగా కోరడమైనది. టెండర్‌షెడ్యూల్ లేదా పూర్తి వివరముల కొరకు https://eluru.ap.gov.inను వీక్షించగలరు.

-చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ తరుపున
ఏలూరు జిల్లా, ఏలూరు

వైసీపీ పాలనలో పేదల కోసం ఎన్నో పథకాలు .. శారదా వాణి

నర్సాపురం, మేజర్‌న్యూస్ :పేదరికం జయించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక పథకాలు పెట్టి అమలు చేస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ అభ్యర్థి ముదునూరి ప్రసాద్ రాజు సతీమణి శారదా వాణి అన్నారు. శనివారం పట్టణంలోని 1వ వార్డ్ లాక్ పేట లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గానికి కావలసిన అన్ని వసతులను ప్రసాద్ రాజు నాయకత్వంలో చేశారని, వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో మరలా ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి అంటూప్రజలను అభ్యర్థించారు.ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ తో పాటు మహిళలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు.నర్సాపురం పట్టణం – 1వ వార్డ్ లో ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్, నర్సాపురం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు గారి సతీమణి శారదా వాణి గారు

డా.కొడాలి రామ్ కు మానవత సత్కారం

ఏలూరు,మేజర్‌న్యూస్ : గత నెల 13వ తేదీన కామినేని హాస్పిటల్స్ ఏలూరు బ్రాంచి వారు 62 మంది మానవత గ్రూప్ సభ్యులకు ఉచితంగా ఒక్కొక్కరికి రూ.2వేల విలువయిన షుగర్,కొలెస్ట్రాల్, కిడ్నీ,లివర్,గుండె పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా శనివారం కామినేని హాస్పిటల్ మేనేజ్మెంట్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ హాస్పిటల్ జనరల్ మెడిసిన్ వైద్యులు డా.కొడాలి రామ్ ప్రసీన్‌ని మానవత సభ్యులు సత్కరించారు.

త్వరితగతిన పోలింగ్‌కు ముందస్తు ఏర్పాట్లు

-ఎన్నికల ప్రవర్తనా నియమావాలిని పటిష్టంగా అమలు
-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి
ముఖేశ్ కుమార్ మీనా

భీమవరం,మేజర్‌న్యూస్ : రాష్ట్ర సచివాలయం నుండి శనివారం వీడియో కాన్ఫిరెన్స్‌ద్వారాఅన్నిజిల్లాల ఎన్నికల అధికారులు,ఎస్.పీ.లు, సి.పీ.లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా త్వరలో సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో ఎన్నికల ముందస్తు ఏర్పాట్లు,ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు,తదితర అంశాలపై సంయుక్తంగా సమీక్షా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎటు వంటి హింసకు, రీపోలింగుకు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు.గంజాయి,లిక్కర్, నగదు, ఉచిత బహుమతులు, అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలన్నారు. జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాకి వివరిస్తూ జిల్లా వ్యాప్తంగా అంతర్ జిల్లా చేక్ పోస్టులను 5 ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా జరిగిన పోలీసు తనిఖీల్లో 41.63 లక్షల రూపాయలు సీజ్ చేసి,22 కేసులు నమోదు చేశామని,2,322 లీటర్ల లిక్కర్‌ను స్వాధీనం చేసకున్నామని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 23 మంది వాలంటీర్లను, ఒప్పంద ప్రతిపదికన ఉద్యోగం చేస్తున్న ఒకరిని, విధులనుంచి తొలగించం జరిగిందన్నారు.శాశ్వత ఉద్యోగులు ఇద్దరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది ఆని తెలిపారు. ఇద్దరు వాలంటీర్లపై ఎఫ్ఐఆర్ నమోదు చేశామని. ఇప్పటి వరకు రాజకీయ పార్టీల ప్రతునిధులపై 5 ఎఫ్ఐఆర్ లు నమోదు అయ్యాయని అందులో టిడిపీ 2 ఇతరులపై–3,జిల్లాలో ఇప్పటివరకు సివిజిల్ ద్వారా 142 పిర్యాదులు వచ్చాయని అన్ని పరిష్కరించామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.వి.ప్రవీణ్ ఆదిత్య, జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ డా.అజిత వేజెండ్ల,సెబ్–అదనపు ఎస్ పీ ఎ.టి.వి.రవి కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి జె ఉదయభాస్కర రావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ సి.హెచ్.దుర్గా ప్రసాదు, పాల్గొన్నారు.

ఐదేళ్ల జగన్ పాలనలో కుంటుపడిన గ్రామీణాభివృద్ధి

జనసేనలో 200 మంది కార్యకర్తలు చేరిక
పల్లె పోరులో కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: గ్రామాల్లో అభివృద్ధి లేకుండా ఐదేళ్లు రాక్షస పాలన సాగించారని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు.తాడేపల్లిగూడెం మండలం కొత్తూరు, ఆరుగులను గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు భారీగా జనసేనలో చేరారు. ఈసందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ ఏ గ్రామం లో కూడా ట్రక్కు మట్టి వేసిన పాపాన పోలేదని ఇంకా సర్పంచులు ఆవేదన చూడలేక కొన్ని పనులు చేయగలిగామని ఆయన పేర్కొన్నారు. స్థానిక మంత్రి అవినీతికి బ్రాండ్ అంబాసిడర్ గా మారి ప్రజలను గాలికి వదిలేసాడు అన్నారు. ఇప్పుడు మళ్లీ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడిగేందుకు సిద్ధమయ్యారు అని ప్రజలు బహిరంగనే విమర్శిస్తున్నారని అన్నారు. కొత్తూరులో తిరుమల శ్రీనివాస్‌బాదం సూర్యచంద్రరావు ల ఆధ్వర్యంలో 100 మంది, ఆరుగొలను ఉప సర్పంచ్ అడపా అప్పలరాజు మిత్ర బృందం ఆధ్వర్యంలో 100 మంది జనసేనలో చేరారు. ఆరుగొలను గ్రామాన్ని కేజీఎఫ్ మాదిరిగా మార్చిన లంచగొండి నువ్వు కాదా కొట్టు సత్యనారాయణ. ఎక్కడైనా అవినీతిపరుడు ఉంటే వాడి మీద చర్యలు తీసుకోవాలి కానీ ఈ దుర్మార్గున్ని అవినీతిపరుడని తెలిసి కూడా ముఖ్యమంత్రి ఈ కొట్టు సత్యనారాయణ కి ప్రమోషన్ ఇచ్చి మంత్రి పదవి ఇచ్చాడు. ఇతను ఒక అవినీతిపరుడు దోసెసిన డబ్బులో ముఖ్యమంత్రి పెద్ద మొత్తంలో అవినీతి సొమ్ముని పంపగలరని కొట్టు సత్యనారాయణ కి ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి ఒక పెద్ద అవినీతి త్రిమంగలమని రాష్ట్రాన్ని గంజాయి మాఫియాగా ఇసుక మాఫియాగా ఎర్ర చందనం మాఫియాగా తీర్చిదిద్దిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అవినీతి రాజ్యమేలుతుందని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని చంద్రబాబు నాయుడును సీఎం చేయాలని జనసేన పార్టీ అధినేత సారధ్యంలో ఈ రాష్ట్రాన్ని దశ దిశ మార్చగలసమర్ధుడనిఅన్నారు.ఈకార్యక్రమంలో తోటగోపి,అడబాల నారాయణమూర్తి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

13,14వ వార్డులలో మన కోసం మన నాయకర్

నర్సాపురం, మేజర్ న్యూస్ : పట్టణంలోని13,14వ వార్డులలో టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ వార్డులలో ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్ ,వాతాడి రమేష్, గంటా కృష్ణ, పెమ్మాడి కిరణ్, తోట అరుణ, బొమ్మిడి సూర్యకుమారి, కొప్పాడ కృష్ణవేణి, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, భారతి సురేష్, పోలిశెట్టి సాంబ, కూనపరెడ్డి రామకృష్ణ, గణేశ్న శ్రీరామ్, మాధం వాసు, తోట శ్రీనివాస్, గ్రంధి నాని, గన్నాబత్తుల ప్రసాద్, షేక్ సలీం, తోట సురేష్, చిన్నయమ్మ, షాజహాన్, షేక్ కరీం మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని దర్భారేవు గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు పేచ్చేటి రాజశేఖర్ ఆధ్వర్యంలో పలువురు శనివారం వైసీపీలో చేరారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, బాబుల్ రాజు తదితరులు పాల్గొనగా,పేచ్చేటి అరుణ్ కుమార్ పేచ్చేటి శ్రీరామ్ వారి కుటుంబ సభ్యులు పార్టీలో చేరారు.

గుంపర్రులో వైసిపి ఇంటింటి ప్రచారం

పాలకొల్లు,మేజర్ న్యూస్: ఎలమంచిలి మండలం గుంపర్రు గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారం లో భాగంగా నిర్వహించిన గడప గడపకు కార్యక్రమంలో పాలకొల్లు నియోజక వర్గం కన్వీనర్ ,ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి ఆయన తనయుడు సాయి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరిని కలిసి వైసీపీకి ఓటు వేసి గుడాల గోపిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి సంక్షేమ రెండు జత కలిపి అనేక పథకాలు ప్రవేశపెట్టారని, పేద మధ్యతరగతి వారికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు, ఈ కార్యక్రమంలో న్యాయ వాది వైఎస్ఆర్సీపీ మహిళా విభాగం స్టేట్ జాయింట్ సెక్రటరీ కర్రా జయ సరిత, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు,

సొంత గ్రామం నుండి కాంగ్రెస్ అభ్యర్థి నోబుల్ ఎన్నికల ప్రచారం

కైకలూరు, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బొడ్డు నోబుల్ ఆయన స్వగ్రామం అయినటువంటి దొడ్డిపట్ల గ్రామము నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల ప్రచారంలో భారీ సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు, అంతే కాకుండా గ్రామస్తుల నుండి మంచి స్పందన రావడంతో కచ్చితంగా మద్దతు ఇస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు గతంలో కాంగ్రెస్ పార్టీ వాళ్ళమే మళ్ళీ హస్తం గుర్తుని మా ముందుకు తెచ్చారు, హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి, రాజన్న బిడ్డ వైఎస్ఆర్ షర్మిలమ్మ కు కైకలూరు ఎమ్మెల్యే ను గిఫ్ట్ గా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనాల జయరాజు, దోమా సాల్మన్, వాసిపల్లి యోబు, గుంటూరు ఏసుదాసు, నేతల చిన గమానియేలు, కోనాల కనకభూషణం, పిట్టా శేఖర్, తెనాలి ఫణి బాబు, కురేళ్ళ ఎలియాజర్, వాసిపల్లి రమేష్ మాలమహాసేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, కోనాల జోషి, దొడ్డిపట్ల గ్రామస్థులు, గ్రామ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేసే వారిపై క్రిమినల్ కేసులు

-అన్ని డెలివరీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా చూడాలి

భీమవరం,మేజర్‌న్యూస్ : స్థానిక కలెక్టరేటు వశిష్ట కన్ఫెరేన్స్ హాల్లో జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పిసి అండ్ పియన్ డిటి యాక్టు 1994 పై సంబంధిత అధికారులతో సమావేశాన్ని శనివారం జిల్లా జాయింట్ కలెక్టరు నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో కొత్తగా 5 స్కానింగు సెంటర్లు ఏర్పాటు,9 సెంటర్లు రెన్యువల్స్,8 సెంటర్లు ఆధునీకరణకు మంజూరు చేయుట పై,సంతాన ఉత్పత్తి కేంద్రాలు,అల్ట్రా సౌండు కేంద్రాలపై సమీక్షించారు. గర్భం దాల్చిన మహిళలకు కేవలం శిశువు ఆరోగ్య విషయాలు తెలుసుకునుటకు స్కానింగులు నిర్వహించాలని ,లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు. సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగేలా చూడాలన్నారు. తప్పని పరిస్థితుల్లో మాత్రమే తల్లి బిడ్డ క్షేమం కొరకు ఆపరేషన్ చేయుటకు మొగ్గు చూపాలి అన్నారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి మహేశ్వర రావు,అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి భానూ నాయక్, డిసిహెచ్చ్యస్ డా.పి సూర్యనారాయణ, డిప్యూటీ డియంహెచ్వో వాకపల్లి ప్రసాదు, జిల్లా రెడ్ క్రాసు సంస్థ చైర్మన్ డా.రామభద్రిరాజు ,ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు, ప్రైవేటు డాక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైద్య వృత్తిని కాపాడాలి - ఆసుపత్రులపై దాడులు అరికట్టాలి

-హాస్పటల్ బోర్డు ఆఫ్ ఇండియా
వైస్ -చైర్మన్ డా.సిఎస్ రాజు

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఇండియన్ మెడికల్ సర్వీస్ ఐ.ఎం.ఎస్ దేశంలో వైద్య ఆరోగ్య రంగాల నిర్వహణకు ఐఎఎస్ కు సమాంతరంగా ఐఎంఎస్ ఏర్పాటుచేసి వైద్యపట్టభద్రులనుండి యుపిపిఎస్‌సి విధానంద్వారా ఎంపిక చేయాలి అనేది ఐఎంఏడిమాండ్ అని హాస్పటల్ బోర్డు ఆఫ్ ఇండియా (న్యూఢిల్లీ) వైస్ –చైర్మన్ డా.సిఎస్ రాజుపేర్కొన్నారు. వైద్యవృత్తిపైదాడులు 23 రాష్ట్రాలలో ఈ నేర నిరోధానికి చట్టాలు ఉన్నప్పటికీ అవి నిష్ప్రయోజనంగా ఉన్నాయన్నారు. కోవిడ్ సమయంలో వైద్యులతో ఉన్న అవసర రీత్యా చేసిన ఎపిడెమిక్ యాక్ట్ 1897కి సవరణ చట్టం 2021” విమానయాన సిబ్బందికి కల్పించిన చట్టపరమైన శాశ్వత రక్షణ ఇప్పుడు గుర్తు చేసుకుని కేంద్ర ప్రభుత్వం ఈ దాడులను నిరోధించే విధంగా సమగ్ర కేంద్రచట్టాన్ని చేసి ఈ దాడులనుండి వైద్య, వైద్యఅనుబంధ వృత్తులను ,ఆసుపత్రులను,కాపాడాలని ఆయన కోరారు. తాగునీటికి, పారిశుద్ధ్యానికి ,విడిగా నిధులు కేటాయి స్తూ,ప్రత్యే కంగా వైద్య ఆరోగ్య రంగాలకు జిడిపిలో 2.5 శాతం నిధులు తక్షణం కేటాయించాలని, దీనినిక్రమంగా 5.5 శాతానికి పెంచవలసిన అవసరంఉందని డాక్టర్ సిఎస్ రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పాలకొల్లు,మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ రావూరి సుధ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమంలో రావూరి సుధ మాట్లాడుతూ ప్రపంచం లోనే అతి పెద్ద పార్టీ బీజేపీ అని,అటువంటి పార్టీలో ఉండటం మా అదృష్టమని అన్నారు. ప్రపంచంలో భారత్‌ని విశ్వగురు స్థానంలో నిలబెడుతున్న నరేంద్ర మోడీని తిరిగి గెలిపించుకుంటం ఖాయమని అన్నారు. ప్రజలకు బీజేపీ మీదున్న విశ్వసనీయత తో 400 మార్క్ సాధిస్తామని ఆశేభావం వ్యక్తం చేశారు. పట్టణ అధ్యక్షులు జక్కంపూడి కుమార్ మాట్లాడుతూ బీజేపీలో ఉండటం మనం అందరం అదృష్టమని అన్నారు.రానున్న ఎన్నికలలో కూటమి అభ్యార్థులను గెలిపించలని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి కొల్లి ప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు మామిడి శివయ్య,కొల్లి నరసింహ మూర్తి,గవరా పవన్,వేరుకొండ దుర్గాప్రసాద్, పసుపులేటి నందబాబు,కోరాం ముసలయ్య,మల్లవోలు సురేష్,పెచెట్టి శేఖర్,సి హెచ్ శ్రీనివాస్,బేతవోలు మల్లికార్జున రెడ్డి,కొరగాంజీ జనార్దన్,చందాని లక్ష్మి నారాయణ,చేగొండి దుర్గాప్రసాద్,దొంగ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభ జయప్రదం చేసిన వారికి ధన్యవాదములు తెలిపిన కొవ్వలి

నర్సాపురం, మేజర్‌న్యూస్ : ప్రజా గళం బహిరంగ సభకు శుక్రవారం నరసాపురం విచ్చేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు స్వాగతం పలికి, బహిరంగ సభను జయప్రదం చేసిన వారికి ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

శనివారం ఆయన నివాసంలో సూర్య ప్రతినిధితో మాట్లాడారు. సీతారాంపురంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో హెలికాప్టర్‌దిగిన చంద్రబాబు కు నియోజకవర్గ ప్రజలు, తెలుగుదేశం, జనసేన, బిజెపినాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు అన్నారు. అక్కడ నుండి నర్సాపురం వరకు సాగిన రోడ్ షోలో అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జేజేలు పలుకారని, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారని ఆయన అన్నారు. పలుచోట్ల కాన్వాయ్ ని ఆపి అనేక సమస్యలపై వినతి పత్రాలు అందించారని నాయుడు తెలిపారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో పెద్ద ఎత్తున పాల్గొని సభను జయప్రదం చేశారని నాయుడు అన్నారు. ఈ మొత్తం కార్యక్రమంలో విశేషంగా పాల్గొని జయప్రదం చేసిన వారందరికీ తెలుగుదేశం పార్టీ తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర్ నాయుడు, బండారు మోహన్, నిమ్మకాయల బాబ్జి, నందా రామకృష్ణ మల్లాడి మూర్తి,తదితరులు పాల్గొన్నారు.

లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:విద్యుత్ లో–వోల్టేజీ సమస్యను పరిష్కరించాలని మండల కేంద్రం జీలుగుమిల్లి బ్యాంక్ ఆఫ్ బరోడా వీధిలో గల విద్యుత్ వినియోగదారులు స్థానిక విధి సబ్ స్టేషన్ వద్ద జేఈ హరి బాబుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని నెలలకు తమ వీధులో వోల్టేజ్ సమస్య వల్ల ఫ్రీజ్ లు ఫ్యాన్లు, మిక్సీలు, పాడై పోతున్నాయన్నారు. సమస్య గురించి గతంలో రెండు సార్లు విద్యుత్ సిబ్బందికి విన్నవించిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం విద్యుత్ అధికారులు స్పందించి లో– వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో నేలటూరి రాము, నారగాని బుజ్జి, కొనకళ్ళ ముత్తయ్య, నేలటూరి సుజాత, గుండెల్లి చిట్టెమ్మ తదితరులు ఉన్నారు.

పెట్రేగిన మట్టి మాఫియా

యదేచ్ఛగా రాత్రులు మట్టి తోలకాలు
నిబంధనలకు నీళ్లు-ఆదాయానికి గండి
చోద్యం చూస్తున్న యంత్రాంగం

ముదినేపల్లి , మేజర్ న్యూస్ : ప్రస్తుతం అధికార యంత్రాంగం ఎన్నికల విధుల్లో హడావిడిగా ఉన్నారు. ఇది అదునుగా భావించిన మట్టి మాఫియా బ్రోకర్లు ముదినేపల్లి , కలిదిండి కేంద్రంగా చేసుకుని టిప్పర్లతో మట్టి తోలకాలు జోరుగా సాగిస్తున్నారు. పలు ప్రాంతాల్లో ఈ వాహనాల తనిఖీలు నామమాత్రంగా ఉన్నాయి. పలుకుబడి రాజకీయ నాయకులకు చెందినవని సరైన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు సర్వత్ర వెల్లువెత్తుతున్నాయి. ఈ మట్టి రవాణా వాహనాల్లో ఏవో అదనంగా వెళ్తున్నాయన్న ఆసక్తికర చర్చ సాగుతోంది. సరైన నిఘా లేకపోవడం వల్లే మట్టి తవ్వకాలు యదేచ్ఛగా సాగుతున్నాయని , దుమ్ము లేపుతున్నాయని , ఒకే వే బిల్లుతో పెద్ద సంఖ్యలో తోలకాలు సహజంగానే ఉంటున్నాయని పలువురు పేర్కొంటున్నారు. పలువురి కనుసన్నల్లోనే ఈ మట్టి తోలకాలు ఊపందుకుంటున్నాయని తక్షణం స్థానిక రెవెన్యూ , పోలీస్ యంత్రాంగం నిఘా పెంచి తనిఖీలుముమ్మరం చేయాలని ఈ ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

ప్రజల భవిష్యత్తుకు భరోసా టిడిపితోనే సాధ్యం

పెదవేగి,మేజర్‌న్యూస్ :ప్రజల భవిష్యత్కు భరోసా టీడిపీలోనే సాధ్యమని, అలాంటి టీడీపీకే ఓటు వేయాలని పెదవేగి గ్రామ సర్పంచ్ తాతా శ్రీరామ్మూర్తి అన్నారు. పెదవేగి శివారు సూర్యారావుపేటలో బాబు ఫ్యూరిటీ– భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి, వచ్చే ఎన్నికల్లో ఎనిఏ కూటమి అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన రాష్ట్రం తిరిగి అభివృద్ధిని అం చుకోవాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. దీనికోసం ప్రతికార్యకర్త తమవంతు భాగస్వామ్యాన్ని అం దించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కంచిన మోహనరావు తాతా యశ్వంత్ రాజశేఖర్. రవి యాకోబు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మంతెన రామరాజు పేరు ఖరారు చేయాలి

పాలకొల్లు,మేజర్‌న్యూస్: స్థానిక ఎస్ కన్వెన్షన్ నందు టిడిపి అధినేతచంద్ర బాబునా యుడు శనివారం నియో జకవర్గస్థాయి లో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన బయటకు వచ్చేసరికి ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామరాజు అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని క్రింది బయటాయించి నినాదాలు చేశారు. చంద్రబాబునాయుడు ఆయన చూస్తూ వాహంలోకి ఎక్కి వెళ్ళిపోయారు, ఉండి నియోజకవర్గంలో రఘురామకృష్ణంరాజుకు అసెంబ్లీ అభ్యర్థిగా ఖరారు చేయనున్నట్లు వార్తలు రావడంతో ఈ నిరసనకు దిగారు.

శెట్టి బలిజలను మరచిన చంద్రబాబుకు తగిన గుణపాఠం

పాలకొల్లు,మేజర్ న్యూస్: పాలకొల్లులో శుక్రవారం జరిగిన ప్రజా గళం సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లాలో 7 అసెంబ్లీ నియోజకవర్గల్లో 3,లక్షల50వేల మంది ఓటర్లు ఉన్న శెట్టిబలిజల గురించి ప్రస్తావన తీసుకు రాలేదని రాష్ట్ర శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్ పేర్కొన్నారు. టిడిపి పార్టీలో ఎప్పటి నుంచో శెట్టిబలిజ నాయకులు చాలామంది ఉన్నారు,శెట్టి బలిజలకు 2 ఎమ్మెల్సీలు ప్రకటిస్తారేమో అనుకుంటే, ప్రకటించలేదు ,బీసీ పక్ష పాతి అని చెప్పుకుతిరిగే చంద్రబాబు ఇప్పటికైనా స్పందించి మా శెట్టి బలిజలను విస్మరించారని,శెట్టి బలిజలను విస్మరిస్తే వచ్చే ఎలక్షన్‌లో మీకు మీ పార్టీకి తగిన గుణపాఠం చెప్తామని రాష్ట్ర శెట్టిబలిజ సంక్షేమ సంఘం అధ్యక్షులు కుక్కల శ్రీనివాస్ హెచ్చరించారు,